క్లుప్తంగా

ఓహెచ్‌ఆర్ ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న దృశ్యం

బనగానపల్లెరూరల్: మండలంలోని టంగుటూరులో ఎంపీటీసీ సభ్యుడు మహానందిరెడ్డి, సర్పంచ్ నాగమద్దిలేటి, గ్రామ పెద్దలు, వైఎస్సార్‌సీపీ నాయకులు వంగల సురేష్‌కుమార్‌రెడ్డి, గాలిహనుమంతురెడ్డి, సుబ్బలక్ష్మీరెడ్డి, జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.36లక్షల జల్‌జీవన్ నిధులతో నిర్మిస్తున్న ఓహెచ్‌ఆర్ ట్యాంకు నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. ట్యాంకు నిర్మాణం మూడు నెలల్లో పూర్తి చేయనున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికృష్ణ తెలిపారు.

ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

బేతంచెర్ల: పట్టణంలోని మహాత్మాజ్యోతిబాపూలే బాలుర కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు గౌడు తెలిపారు. 10వ తరగతిలో 360 మార్కులు సాధించిన విద్యార్థులు 28వ తేదీలోగా దరఖాస్తులను కళాశాల్లో అందజేయాలన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి....

బేతంచెర్ల: మండల పరిధిలోని గోరుమానుకొండ సమీపాన ఉన్న ఏపీ మోడల్ స్కూల్‌లో 7,8, 9 తరగతుల్లో ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ గంగుల నాగరాజు తెలిపారు. ఈనెల 22 నుంచి 26వ తేదీలోగా ఆఫ్‌లైన్‌లో మోడల్ స్కూలు నందు ఎస్సీ, ఎస్టీలు రూ.100, ఓసీ, బీసీలు రూ.150 చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. 28 న ఉదయం 10 గంటల నుంచి 11 వరకు ప్రవే శ పరీక్ష ఉంటుదని, మెరిట్ మేరకు విద్యార్థుల కు అడ్మిషన్ 29వ తేదీన కేటాయిస్తామన్నారు.

మండల ఎంఈఓ -2గా జనార్దన్ గౌడు

బేతంచెర్ల: ఎంఈఓ-2 గా జనార్దన్ గౌడు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు అజాంబేగ్, మండల అధ్యక్షుడు నాగేశ్వర నాయక్, ఉపాధ్యాయులు పుల్లయ్య, క్రిష్టారెడ్డి, రమేష్, ధనుంజయ, శంకర్ నాయక్, ఆంజనేయులు, విజయలక్ష్మి, కృష్ణవేణి తదితరులు జనార్దన్ గౌడును మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

అవుకు:ఎరువులను అధిక ధరలకు విక్రయించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఏఓ అబ్దుల్ హక్ దుకాణదారులను హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రం అవుకులోని పలు దుకాణాలను రెవెన్యూ, పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. బచ్చు వెంకట సుబ్బయ్య, శ్రీనివాస ఏజెన్సీస్ దుకాణాల్లో రికార్డులను పరిశీలించి, స్టాక్ పాయింట్‌లను సందర్శించారు. అనంతరం బచ్చు వెంకట సుబ్బయ్య తన దుకాణంలో రూ.59,053 విలువ చేసే అనుమతులు లేని పురుగుల మందులను గుర్తించి వాటి అమ్మకాలను నిలిపివేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం, ఆర్ఐ వెంగల్ రెడ్డి, కానిస్టేబుల్ చంద్ర, ఎంపీఈఓ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

కోవెలకుంట్ల: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని హెచ్ఎం లలితా శ్యామల సూచించారు. స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాలలో నంద్యాల జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బుధవారం సర్టిఫికెట్లు అందజేశారు.

26 నుంచి కుష్టు వ్యాధి నివారణపై సర్వే

బనగానపల్లె: జాతీయ కుష్టువ్యాధి నివారణ సర్వే కార్యక్రమం ఈ నెల 26 నుంచి జూలై 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు తెలిపారు. బుధవారం స్థానిక పాదుపు భవనంలో ఏఎన్ఎంలు ఆశా, ఎంఎల్‌హెచ్‌పీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్య సిబ్బంది కుష్టువ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ఇంటింటీ సర్వే జరపాలన్నారు.

సమన్వయంతో నిర్వహించండి

అవుకు: గ్రామస్థాయిలో చేసే సామాజిక తనిఖీలను సోషల్ ఆడిట్ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సమన్వయంతో నిర్వహించాలని ఎంపీడీఓ వెంకటేశ్వర రెడ్డి సూచించారు. జూలై మొదటి వారంలో మండలకేంద్రంలో సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో బుధవారం మండల పరిషత్ కార్యాలయ భవనంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అవుకు మండలంలో మొత్తం 390 పనులకు రూ.7 కోట్లు ఖర్చు జరిగిందని తెలిపారు.

బ్యాంకింగ్ సేవలపై అవగాహన

డోన్ టౌన్ : విద్యార్థి దశ నుంచే బ్యాంకింగ్ సెక్టార్‌పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ప్రధాన స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సుచీంద్రబాబు, హెచ్ఎం పద్మావతి అన్నారు. పట్టణంలోని పాతపేట హైస్కూల్లో బుధవారం స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆర్‌బీఐ క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి, శివప్రసాద్, రాజేశ్వరి, అశోక్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజమ్మ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కట్టుబడి

- నాడు నేడుతో మారిన ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు
- బనగానపల్లె నియోజకవర్గంలో మొదటి, రెండవ విడతల్లో 253 పాఠశాలలు ఎంపిక
- ఆధునీకరణకు రూ.76.13 కోట్లు మంజూరు
- విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు



నాడు-నేడు కింద ఆధునీకరించిన ముస్లిం కాలనీలోని ఎంపీపీ స్కూల్



కేజీబీవి పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం జరుగుతున్న దృశ్యం

అవుకు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. విద్యాభివృద్ధికి కట్టుబడి సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మనబడి నాడు-నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేసింది. ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి. ప్రభుత్వం పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయటమేకాకుండా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తీసుకువస్తున్నారు. బనగానపల్లె నియోజకవర్గంలో నాడు-నేడు మొదటి దశకు 88 పాఠశాలలు ఎంపికకాగా మౌలిక వసుతుల కల్పనకు రూ.16.99 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. అదేవిధంగా రెండవ దశలో 165 పాఠశాలలు ఎంపికయ్యాయి. వీటి అభివృద్ధికి రూ.59.14 కోట్లు మంజూరయ్యాయి. రెండవ దశ పనులు కూడా దాదాపు పూర్తి కావస్తున్నాయి. సీఎం జగన్ మోహన్ రెడ్డి సంకల్పానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. పరిసరాలు మానసికోల్లాసం కలిగించేలా తీర్చిదిద్దుతున్నారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా మొదటి, రెండవ దశల్లో ఎంపిక చేసిన పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు చురుగ్గా సాగుతున్నాయి. బడి గోడలపై అందమైన పెయింటింగ్‌తో ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. గోడలపై వేసిన గణితం, ఇంగ్లిష్, తెలుగు, సైన్స్, సోషల్ సబ్జెక్టులకు సంబంధించిన చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి.

పూర్తిస్థాయిలో మౌలిక వసతుల కల్పన

గత ప్రభుత్వంలో పాఠశాలల్లో చదివే విద్యార్థులకు గాని, అక్కడ విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు గాని మరుగుదొడ్లు వసతి, తాగునీటి వసతి లేక ఎన్నో ఇబ్బందులు పడేవారు. పెచ్చులూడిపోయే గదుల్లో అంటి అంటని బ్లాక్ బోర్డులతో విద్యార్థులకు చదువులు చెప్పలేక విసిగిపోయేవారు ఉపాధ్యాయులు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడ్డాయి. మనబడి నాడు-నేడు పథకం ద్వారా 10 రకాల పనులను చేపట్టారు. శిథిలావస్థలో ఉన్న తరగతి గదులకు మరమ్మతులు(మేజర్ అండ్ మైన ర్ పనులు), ప్రతి పాఠశాలలోను తాగునీటి వసతి మెరుగుపరిచి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా శుద్ధజల కేంద్రం ఏర్పాటు చేశారు. తరగతి గదుల కు ట్యూబ్ లైట్స్, సీలింగ్ ఫ్యాన్లు, మరుగుదొడ్లు, ఇంగ్లిష్ ల్యాబ్ ఏర్పాటు, బ్లాక్ బోర్డు స్థానంలో గ్రీన్ బో ర్డులు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఫర్నీచర్ ఏ ర్పాటు అయ్యాయి.అదనపు తరగతి గదుల నిర్మాణాలు, ప్రహరీలు నిర్మాణాలను కూడా చేపడుతున్నారు.

9 మందితో మానిటరింగ్ కమిటీ..

ప్రభుత్వ పాఠశాలల్లో జరిగే మనబడి నాడు-నేడు పనులు నాణ్యతాలోపం లేకుండా పర్యవేక్షణను తొమ్మిది మందితో కూడిన కమిటీ నిర్వహిస్తుంది. కన్వీనర్‌గా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, అబ్జర్వర్‌గా పేరెంట్ కమిటీ చైర్మన్, కో ఆర్డినేటర్‌గా సీఆర్‌పీ, రికార్డుల పనులను వెల్ఫేర్ అసిస్టెంట్, టెక్నికల్ పనులను ఇంజినీర్ అసిస్టెంట్‌తో పాటు పేరెంట్ కమిటీలోని మరో నలుగురు సభ్యులు ఉంటారు. వీరి పర్యవేక్షణలోనే నాడు-నేడు పనులు నిర్వహిస్తారు. ఎక్కడైనా సమస్యలు, నాణ్యతాలోపం ఉంటే వెంటనే వారు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేస్తారు.

నియోజకవర్గంలో నాడు-నేడు పనులు

	ఫేస్-1లో ఎంపికైన స్కూల్స్	రూ.కోట్లలో	ఫేస్-2లో ఎంపికైన స్కూల్స్	రూ.కోట్లలో
బనగానపల్లె	27	8.20	48	18.8
అవుకు	19	2.30	27	9.67
కోవెలకుంట్ల	13	3.04	26	9.55
కొలిమిగుండ్ల	17	1.78	37	17
సంజామల	12	1.67	27	4.12

సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం..



సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయి. మనబడి నాడు-నేడు పథకం ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారు. అంతేకాకుండా కార్పొరేట్ పాఠశాలలకే పరిమితమైన ఇంగ్లిష్ మీడియం విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశ పెట్టి అమలు పరుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గతంలో ఎన్నడూలేని విధంగా ఇలాంటి మార్పు తీసుకొచ్చినందుకు సీఎం జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం.

– నారాయణమ్మగారి రమణమ్మ విద్యార్థిని తల్లి, చెర్లోపల్లె గ్రామం

పాఠశాలలకు మహర్దశ



ప్రభుత్వ పాఠశాలలకు నాడు-నేడు పథకం ద్వారా మహర్దశ పట్టింది. ప్రతి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి లక్షల్లో నిధులను మంజూరు చేస్తుంది ప్రభుత్వం. పాఠశాలలకు కావాల్సిన అన్ని సదుపాయాలు, అవసరాలను నాడు-నేడుతో పూర్తి స్థాయిలో చేకూర్చడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మరింతగా పెరుగుతుంది.

– సుగాలి చంద్రానాయక్ విద్యార్థి తండ్రి, అవుకు గ్రామం

విద్యార్థులకు అవగాహన కోసం



విద్యార్థులకు అవగాహన కోసం పాఠశాలల గోడలపై సైన్స్, సోషల్, తెలుగు, ఇంగ్లిష్, గణితానికి సంబంధించిన చిత్రాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గీయిస్తున్నాం.దీనివల్ల విద్యార్థులకు సులభరీతిలో అర్థమవడమే కాకుండా జ్ఞాపక శక్తి కూడా పెరుగుతుంది. అదేవిధంగా ప్రతి పాఠశాలలోనూ రెండవ దశ నాడు-నేడు పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే పనులన్నీ పూర్తవుతాయి.

– ఎంఈఓ. శ్రీధర్ రావు

నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేపడితే చర్యలు

బేతంచెర్ల: ఫర్టిలైజర్, పెస్టిసీడ్స్ దుకాణాల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఏఓ కిరణ్ కుమార్ హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని నాలుగు ఫర్టిలైజర్, పెస్టిసీడ్స్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఏఓ మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాలకు సంబంధించి లైసెన్సు ఉండాలని, ఇన్‌వాయిస్ బిల్లు ఉండాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చంద్ర శేఖరప్ప పాల్గొన్నారు.

నేడు జాతీయ విద్యా విధానంపై సదస్సు

డోన్ టౌన్: నూతన జాతీయ విద్యా విధానంపై స్థానిక జీవీఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం అధ్యాపకులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ భారతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో నూతన జాతీయ విద్యా విధానంపై డోన్, బేతంచెర్ల, ప్యాపిలి, వెల్దుర్తి మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాల అధ్యాపకులకు సదస్సు నిర్వహిస్తున్నామని, ముఖ్య అతిథిగా రాయలసీయ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ఆనందరావు హాజరవుతారన్నారు.

అందుబాటులో ఉండాలి

బనగానపల్లెరూరల్: రైతు భరోసా కేంద్రాల్లో విధులు నిర్వహించే విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్(వీఏఏ) రైతులకు అందుబాటులో ఉంటూ సూచనలు సలహాలను అందించాలని ఏఓ సుబ్బారెడ్డి తెలిపారు. బుధ వారం స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో వీఏఏలతో నిర్వహించిన సమావేశంలో ఏఓ మాట్లాడారు. వర్షాల ప్రారంభమైనందున ఖరీఫ్‌లో పంటలు సాగు మట్టి పరీక్షల ఫలితాల మేరకు చేపట్టేలా రైతులను చైతన్యపరచాలని సూచించారు.

ఆదర్శ పాఠశాలలో మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్షలు

అవుకు(కొలిమిగుండ్ల):కొలిమిగుండ్లలో ఉన్న ఆదర్శ పాఠశాలలో 7, 8, 9వ తరగతులకు సంబంధించి మిగిలిన సీట్లకు ఈ నెల 24వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ చంద్రాసేనా రెడ్డి తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆదర్శ పాఠశాలకు వచ్చి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

గ్రామ స్వరాజ్యం సాకారం



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎంపీపీ బుగ్గన

బేతంచెర్ల: గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేస్తున్నారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ, మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామ చంద్రుడు అన్నారు. బుధవారం మండలంలోని ఆర్ఎస్ రంగాపురం, మజార గ్రామమైన కొమ్మూరి కొట్టాల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంపీడీఓ వెంగన్న, గ్రామ సర్పంచ్ గుమ్మగాల్ల రాజు, ఉప సర్పంచ్ సత్యం రెడ్డి, వైస్ ఎంపీపీ రంగస్వామి, ఎంపీటీసీలు నాగశేషు, వెంకట సుబ్బమ్మ పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి సిబ్బందితో కలిసి ఎంపీపీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి అవ్వ, తాత, అక్క,పెద్దాయన బాగున్నారా... అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ప్రతి నెలా 1వ తేదీన పింఛన్ వస్తుందా, మీ పిల్లలు, మనవల్లను బడికి పంపుతున్నారా.. అమ్మ వడి వస్తుందా, జగనన్న విద్యాకానుక కిట్లు ఇచ్చారా అని ఎంపీపీ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించడంతోపాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్‌లను ఎంపీపీ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఇంటింటికీ కుళాయి ఇవ్వడమే కాకుండా గోరుకల్లు రిజర్వాయర్ నుంచి శుద్ధమైన నీరు అందజేస్తామన్నారు. ప్రజల వద్దకే పాలన సాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఎంపీపీ ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గూని నాగరాజు, ఆర్వేటి శేఖరయ్య, తిమ్మయ్య,శ్రీరాములు, మురళీధర్‌రెడ్డి, నాగేశ్వరరావు, చిన్న మోహన్‌రెడ్డి, తిమోతి, గోపాలు, తిరుమలేశ్వర్‌రెడ్డి, ఎద్దులన్న, రామనాయుడు, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పేదలందరికీ పక్కా గృహాలు



మాట్లాడుతున్న ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి

డోన్ టౌన్ : పేదలందరికీ పక్కా గృహాలు నిర్మించి ఇవ్వడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యం అని ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం గృహ నిర్మాణాలపై హౌసింగ్ అధికారులు, సిబ్బంది, సచివాలయ టెక్ని కల్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశాన్ని ఎంపీడీఓ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ నాగభూషణం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామంలో మంజూరైన గృహాలు, వాటి నిర్మాణ దశలు తదితర వివరాలను ఎంపీపీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ లక్ష్యాలను అధిగ మించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సిమెంటు, ఐరన్, ఇసుకను లబ్ధిదారులకు సకాలంలో అందజేయాలని, బిల్లులు కూడా ఎప్పటికప్పుడు మంజూరు చేసి ప్రోత్సహించాలని సూచించారు.

జ్ఞాన సముపార్జనకు యోగా సాధన సరైన మార్గం

- సీనియర్ సివిల్ జడ్జి తంగమని



ర్యాలీని ప్రారంభిస్తున్న జడ్జి తంగమని



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్‌డీఓ వెంకటరెడ్డి

డోన్ : ఏకాగ్రత పెరిగేకొద్దీ జ్ఞానాన్ని ఆర్జించవచ్చని, ఏకాగ్రతే సముపార్జనకు ఏకైక మార్గమని సీనియర్ సివిల్ జడ్జి తంగమని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక గీతాయోగాసన సంఘం ఆధ్వర్యంలో శ్రీ సుధ హైస్కూల్ నుంచి చేపట్టిన వాకింగ్ ర్యాలీని ఆమె ప్రారంభించి మాట్లాడారు. యోగా ద్వారా అద్వితీయమైన మనో శక్తిని సాధించవచ్చన్నారు. అదేవిధంగా స్థానిక శ్రీసుధ హైస్కూల్‌లో యోగా గురువు కందిమల్ల రామ పుల్లయ్య, యోగాసన సంఘం అధ్యక్షుడు సప్తశైల తిమ్మయ్య ఆధ్వర్యంలో యోగభ్యాసన కార్యక్రమం జరిగింది. యోగాసనాలతో మనలోని అజ్ఞానాన్ని తొలగించుకోవచ్చని ఆర్డీఓ వెంకటరెడ్డి, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, మునిసిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ హనీషా, జూనియర్ సివిల్ జడ్జి అంబేద్కర్, సీఐ సోమన్న, తహసీల్దార్ విద్యాసాగర్, శ్రీసుధ విద్యాసంస్థల కరస్పాండెంట్ వేణు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రేగటి రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శివరామక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి శేషశయనరావ్, సీనియర్ న్యాయవాదులు నాగభూషణంరెడ్డి, శ్రీరాములు, రాముడు పాల్గొన్నారు.

ప్యాపిలి: యోగాసనాలు వేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయుర్వేద వైద్యులు దేవీ దయానంద్ సింగ్ అన్నారు. స్థానిక సరస్వతి శిశు మందిరంలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. హెచ్ఎం రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవీ దయానంద్ సింగ్ మాట్లాడారు.

డోన్ టౌన్ : అంతర్జాతీయ యోగా దినోత్సవంను పరష్కరించుకోని పట్టణంతో పాటు గ్రామాల్లో యోగా ఆవశ్యకత వివరిస్తు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని పాతపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో హెచ్ఎం పద్మావతి, ఉపాధ్యాడు వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుతో యోగాసనాలు వేయించారు. బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వడ్డే మహారాజ్ స్థానిక ఎస్కేపీ హైస్కూల్లో పట్టణానికి చెందిన గీతా యోగాసన సంఘం గురువు కందిమల్ల రాంపుల్లయ్యను సత్కరించారు. అలాగే ఓబులాపురంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాస్ రాజు, రమణయాదవ్, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులు యోగా ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.

కోవెలకుంట్ల: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం, ఆనందం కలుగుతుందని వక్తలు అభిప్రాయ పడ్డారు. పట్టణంలోని వాసవీ బొమ్మిడాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ బాబునాథ్, ప్రభుత్వ ఉన్నత, బాలికోన్నత పాఠశాలల్లో హెచ్ఎంలు యశోధ, అరుణకుమారి ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బాలాజీసింగ్, నాగేశ్వరరెడ్డి, మాజీ అధ్యక్షుడు మహేశ్వరరెడ్డి, అధ్యాపకులు రామసుబ్బారెడ్డి, ఇన్‌చార్జ్ హెచ్ఎం రామకృష్ణయ్య, ఉపాధ్యాయులు నాగేశుడు, వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, తిరుపతి రెడ్డి, మల్లికార్జున, సురేష్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

బేతంచెర్ల : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, సమరసత సేవా ఫౌండేషన్, వీరబ్రహ్మేంద్ర ధ్యాన పిరమిడ్ కేంద్రం, ఉపాధి హామీలు కూలీలు సైతం యోగాసనాలు వేశారు. కార్యక్రమంలోయోగా మాస్టర్లు రాఘవేంద్ర, అజయ్, హెచ్ఎం మద్దిలేటి రెడ్డి, సమరసత సేవా ఫౌండేషన్ నంద్యాల డివిజన్ సహకన్వీనర్ నాగమోహన్ రెడ్డి, సభ్యులు రమణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లెరూరల్: మనదేశానికి చెందినందని యోగా ప్రపంప దేశాలు పాటించడం గర్వకారణమని బనగానపల్లె మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు జనార్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలోని పసుపలలో అమృత్‌సరోవర్ పథకం కింద అభివృద్ధి చెందిన చెరువు వద్ద ఏపీఎం హరికృష్ణ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ యోగా మనిషి ఆరోగ్యానికి,శారీరక ప్రశాంతతకు ఎంతోగానో దోహదం చేస్తుందన్నారు. అలాగే బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధవ రావు చౌదరి యోగా కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. యోగా ప్రాముఖ్యత, అసనాల ప్రయోజనాలను డాక్టర్ మాధవరావు చౌదరి వివరించారు. యోగా గురువు సుబ్రహ్మణ్యాన్ని సన్మానించారు. కార్యక్రమంలో సినియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్‌వాణి యోగా సభ్యులు కిశోర్, రాంపుల్లారెడ్డి, సంజీవరెడ్డి, న్యాయవాది ప్రకాష్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి మురళీ, గోపాలయ్యశెట్టి, సుబ్బయ్య పాల్గొన్నారు.

డోన్ టౌన్: యోగాసనాలతో పరిపూర్ణ ఆరోగ్యం, మానసిక ప్రశాంత లభిస్తుందని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ గ్రేస్ సెలెస్టియల్ అన్నారు. అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో సామూహిక యోగాసనాలు చేశారు.

సంక్షిప్తం

స్లూయిస్ గేట్లకు మరమ్మతులు

అవుకు: అవుకు రిజర్వాయర్ స్లూయిస్ గేట్లకు మరమ్మతు పనులు చురుగ్గా సాగుతున్నాయి. బుధవారం రిజర్వాయర్ 2వ గేట్‌ను అడుగు మేరా ఎత్తి పరిశీలించామని ఎస్సార్బీసీ ఈఈ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్ గేట్లు రోప్‌లు, రబ్బర్ సీల్స్, సెకండరీ కాంక్రీట్ దెబ్బతినటంతో 15 ఏళ్లుగా గేట్లను ఎత్తటానికి వీలులేకుండా పోయిందన్నారు. ఇటీవల టెండర్లు పిలువటంతో పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు.రిజర్వాయర్‌కు 6 గేట్లు ఉండగా అందులో 2వ గేటుకు మరమ్మతులు చేసి, ఒక అడుగు మేరా గేటును ఎత్తి పరిశీలించామన్నారు. ప్రస్తుతం రోప్‌ల మరమ్మతులు జరుగుతున్నాయని ఈఈ తెలిపారు.

పశు బీమాను సద్వినియోగం చేసుకోండి

సంజామల: ప్రభుత్వం కల్పించిన పశుబీమాను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ మోహన్‌రావు సూచించారు. మండల పరిధిలోని గిద్దలూరు గ్రామంలో బుధవారం రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాడిరైతులు, గొర్రెకాపరులకు వైఎస్సార్ పశుబీమా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పశువైద్యాధికారి డాక్టర్ శివానంద, జేవీవో బాషా పాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ

సంజామల: మండల పరిధిలోని ముక్కమల్ల ఎంపీయూపీ స్కూల్‌లో విద్యార్థులకు బుధవారం జగనన్న విద్య కానుక కిట్లను ఎంపీపీ పోచా రమాదేవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మా ట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నతో ప్రభుత్వ జగనన్న విద్యా కానుక ద్వారా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగ్, బూట్లు, పంపిణీ చేస్తుందన్నారు. మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, హెచ్ఎం నా గరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

అవుకు: మండల పరిధిలోని చిన్న కొట్టాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న పల్లం వీర జ్యోతి సొంత నిధులతో బుధవారం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్లేట్స్, కాపీ రైటింగ్ నోట్స్, జామెంట్రీ బాక్స్ పంపిణీ చేశారు. విద్యార్థులకు తనవంతుగా పుస్తకాలు అందజేశానని ఆమె తెలిపారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

సంజామల: వలంటీర్లు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీడీవో నాగకుమార్ సూచించారు. మండల పరిధిలోని నొస్సం గ్రామంలో వలంటీర్లతో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడారు. వలంటీర్‌కు కేటాయించిన 50 కుటుంబాలలో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో గుర్తించిన సమస్యలు పరిష్కారం కాలేదు అనే మాట వినపడకూడదన్నారు.

అంగన్‌వాడీలను సద్వినియోగం చేసుకోవాలి

బనగానపల్లెరూరల్: పట్టణంలోని 1,3,4,6,7 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో జనభాగీదారి కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ వర్కర్లు, తల్లిదండ్రులు, చిన్నారులు ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ప్రయోజనాలపై వర్కర్లు సుజాత,నరసమ్మ, శారద, రమాదేవి,హేమలత ప్రజలకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

ఇంటింటి సర్వే సక్రమంగా చేపట్టాలి

ప్యాపిలి: వలంటీర్లు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం నుంచి వారికి అవసరమైన సర్టిఫికెట్ల గురించి సర్వే చేపట్టాలని సర్పంచ్ లక్ష్మీదేవి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్‌రెడ్డి అన్నారు. స్థానిక సచివాలయంలో బుధవారం వలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. ఏపీఐసీసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో వలంటీర్లు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని వారు సూచించారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

డోన్ టౌన్: అంతర్జాతీయ యోగా దినోత్సవం పురష్కరించుకుని స్థానిక ఎల్ఐసీ కార్యలయంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కర్నూలుకు చెందిన మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ ఇంతియాజ్ , సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ రాముడు, అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీతపై ప్రచారం

బనగానపల్లె: మండలంలోని చిన్నరాజుపాళెం,పెద్దరాజుపాళెం, కాలేనాయక్‌తాండా గ్రామాల్లో బుధవారం డోన్, హుస్సేనాపురం, జలదుర్గం కమిటీల ఆధ్వర్యంలో భగవద్గీత, అనుబంధ గ్రంథాలపై ప్రచారం నిర్వహించారు. సర్వమతాలకు దేవుడు ఒక్కడేనని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కమిటి అధ్యక్షులు, సభ్యులు నాగార్జున, శివప్రసాద్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, సుంకన్న రాంగోపాల్, శివకుమార్ రాముడు, పవన్, వసుందర రామాంజనమ్మ తదితరుల పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ప్రమాదవశాత్తు యువకుడి మృతి

ప్యాపిలి: మండల పరిధిలోని బూరుగల సమీపంలో ఉన్న కోన జలపాతం వద్ద యువకుడు విజయ్ నాయక్ (18) బుధవారం ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. సీతమ్మతండాకు చెందిన పెద్ద నాగు నాయక్, శంకరమ్మల కుమారుడు విజయ్ నాయక్ స్నేహితులతో కలసి కోన జలపాతాన్ని చూసేందుకు వెళ్లాడు. జలపాతం వద్ద కాసేపు సరదాగా గడిపిన విజయ్ నాయక్ కొండపైకి ఎక్కాడు. ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడటంతో తలకు బలమైన గాయమైంది. స్నేహితులు వెంటనే యాడికి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స నిర్వహించిన అనంతరం డోన్ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.

రూ. 50 వేలు ఎర చూపి..
రూ.1.6 లక్షలతో పరార్

ప్యాపిలి: రూ. 50 వేలు రుణం ఇస్తామని నమ్మబలికి..రూ.1.6 లక్షలతో పరారైన సంఘటన బుధవారం ప్యాపిలిలో వెలుగు చూసింది. బీసీ కాలనీకి చెందిన కొందరు మహిళలను గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు మాయమాటలు చెప్పి మోసం చేశారు. ముందుగా రూ. 4 వేలు చెల్లిస్తే రూ. 50 రుణం ఇస్తామని నమ్మబలికారు. ప్రతి నెల రూ. 2,500 చొప్పున కంతులు చెల్లించాలని చెప్పారు. వారి మాటలు నిజమేనని నమ్మిన దాదాపు 40 మంది మహిళలు రూ. 4 వేలు చొప్పున రూ. 1.6 లక్షలు ముట్టచెప్పారు. నగదు తీసుకెళ్లిన వ్యక్తుల ఫోన్ స్విచ్‌ఆఫ్ అని వస్తుండటంతో మోసపోయినట్లు మహిళలు వాపోయారు. అయితే ఈ విషయంపై పోలీస్ స్టేషన్‌కు ఎటువంటి ఫిర్యాదు అందలేదు.

కిడ్నాప్ కేసు నిందితుల అరెస్టు

ప్యాపిలి: మండల పరిధిలోని వెంకటాంపల్లికు చెందిన నాగ తిమ్మయ్యను అదే గ్రామానికి చెందిన బాల తిమ్మయ్య వర్గీయులు కిడ్నాప్ చేశారు. 19న రాత్రి ఇంటి వద్ద ఉన్న నాగ తిమ్మయ్యను బలవంతంగా బొలెరో వాహనంలో తీసుకెళ్లారు. అయితే చిన్న మల్కాపురం వద్ద ఆయనను వదిలి వెళ్లారు. గాయాలపాలైన నాగ తిమ్మయ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు బుధవారం బాల తిమ్మయ్య, నరేశ్, ప్రసాద్, మహమ్మద్ రఫీ తదితరులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. మరో ఇద్దరిని అరెస్టు చేయాల్సి ఉందని సీఐ శ్రీరాములు తెలిపారు. పొలం రస్తా విషయంలో కొద్ది రోజులుగా వివాదం నెలకొంది. ఈ క్రమంలో నాగ తిమ్మయ్యను భయపెట్టేందుకు బాల తిమ్మయ్య వర్గీయులు కిడ్నాప్ చేశారని సీఐ తెలిపారు.

జానపద కళాకారుడిగా గుర్తింపు అభినందనీయం

బేతంచెర్ల: రాష్ట్ర స్థాయిలో జానపద కళాకారుడిగా నిజాంగారి గోపాల్‌కు గుర్తింపు అభినందనీయం అని వైఎస్సార్‌సీపీ మండల సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొలుములపల్లెకు నిజాం గోపాలు జానపదంలో గాన గంధర్వుడిగా గుర్తింపు తెచ్చుకొని రేలా గోపాల్ పేరు మీదుగా యూ ట్యూబ్ చానల్ ఏర్పాటై ఏడాది పూర్తి కావడంతో బుధ వారం ఆయనను వైఎస్సార్‌సీపీ నాయకులు బాబుల్ రెడ్డి అభినందించారు. ఈసందర్భంగా రేలా గోపాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బుగ్గన కుమార్ రెడ్డి, సూర్యబళ్లాని, బండి కుమార్ తదితరులు పాల్గొన్నారు.